# సరఫరాదారుల ప్రవర్తనా నియమావళి




## పరిలోకనం

నిజాయితీ మరియు చిత్తశుద్ధితో, అందరికీ గౌరవము మరియు మర్యాదతో, మన సమాజాలకు సహకారమును అందిస్తూ మరియు మేము పని చేసే దేశాలలోని చట్టాలు, నిబంధనలు మరియు ఒప్పందాలను గౌరవిస్తూ వ్యాపారమును నిర్వహించటాన్ని ఇంటర్నేషనల్ పేపర్ ఏ పీ పీ ఏం లిమిటెడ్ ("IP APPM") విశ్వశిస్తుంది. తన సరఫరాదారులను ఎంపిక చేసుకొనుటలో, అత్యున్నత నైతిక ప్రమాణాలు, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణము, మానవ హక్కులు మరియు గౌరవముల పరిరక్షణ, పర్యావరణము యొక్క పరిరక్షణ మరియు చట్టాలకు కట్టుబడుట మొదలైన వాటి పట్ల నిబద్ధత కనబరిచే పద్ధతిలో తమ వ్యాపారమును నిర్వహించే ప్రముఖులైన వ్యాపార భాగస్వాములను ఎంచుకొనుటకు IP APPM ప్రయత్నిస్తుంది.

సరఫరాదారుల ప్రవర్తనా నియమావళి ("కోడ్") మా సరఫరాదారుల యొక్క పని ప్రదేశ ప్రమాణాలు మరియు వ్యాపార పద్ధతులు, వారి మూల సంస్థలు, అనుబంధ వ్యాపార సంస్థలు, తోటి సంస్థలు, ఉపగుత్తేదారులు మరియు వారి సరఫరా గొలుసులో ("సరఫరాదారు") ఉన్న ఇతరులు మొదలైన వారిపట్ల మా ఆకాంక్షల రూపు రేఖలను అందిస్తుంది. ఈ నియమావళిలో ఉన్నటువంటి ఆకాంక్షలు వ్యాపార సంబంధాలను ఏర్పరచుకొనుట లేదా ప్రస్తుతము ఉన్న వ్యాపారమును విస్తరించుట మొదలైన మా నిర్ణయాలకు ఆవశ్యకమైన కారకాలు. తన ఉద్యోగులు, ప్రతినిధులు మరియు ఉపగుత్తేదారులు ఈ నియమావళిని అర్థం చేసుకొన్నారని మరియు దీనికి కట్టుబడి ఉంటారని నిర్ధారించుకొనుట ప్రతి ఒక్క సరఫరాదారుని బాధ్యత.

ఈ నియమావళిలో స్పష్టీకరించబడిన ఆకాంక్షలు ఒప్పందాలలోని నిర్దిష్ట ఆవశ్యకతలను పునస్థాపించవు. అయితే, ఈ నియమావళి ఒప్పందాలలోని నిర్దిష్ట ఆవశ్యకతలకు అనుబంధముగా రూపొందించబడింది. ఒక ఒప్పందములోని భాగము ఈ నియమావళి కంటే కఠినంగా ఉంటే, సరఫరాదారు అత్యంత కఠినంగా ఉన్న ఒప్పంద ఆవశ్యకతకు తగిన విధంగా ఉండాలి. ఈ నియమావళి ఒప్పంద సంబంధ నిబంధనలను మార్చదు లేదా వ్యక్తీకరించబడిన లేదా గూడార్థముగా ఉన్న ఒప్పంద సంబంధ బాధ్యతలను లేదా ఉద్యోగ ఒప్పందమును కలిగి ఉండదు.

IP APPM ఒక అంతర్జాతీయ వాతావరణములో పని చేస్తుంది మరియు మేము పని చేసే దేశాలలోని చట్టాలు మరియు ఒప్పందాలను గౌరవిస్తుంది, కాని ది యునైటెడ్ స్టేట్స్ ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (FCPA), ది UK బ్రైబరీ యాక్ట్ మరియు కొన్ని ఇతర చట్టాలు కంపెనీ యొక్క అంతర్జాతీయ కార్యకలాపములకు వర్తిస్తాయి. అందుచేత, మా యొక్క అంతర్జాతీయ కార్యకలాపముల బాధ్యతలకు నిరంతర నిబద్ధత కలిగిన సిద్ధాంతాలపై ఈ నియమావళి దృష్టి కేంద్రీకరిస్తుంది. సరఫరాదారులు కూడా వారు పని చేసే దేశాలలోని చట్టాలు మరియు ఒప్పందాలకు కట్టుబడి ఉండాలని ఆశిస్తాము, అయినప్పటికీ, ఇటువంటి నిబద్ధత పరిధిలో స్థానిక లేదా ప్రాంతీయ చట్టాలు ఈ నియమావళి సిద్ధాంతముల కంటే తక్కువ నిర్బంధకమైనవి అయితే మా సరఫరాదారులు ఈ నియమావళినే అనుసరించాలని మేము ఆశిస్తున్నాము. దీనికి విరుద్ధముగా, ఒకవేళ ఈ నియమవళి కంటే స్థానిక లేదా ప్రాంతీయ చట్టాలు ఎక్కువ నిర్బంధకములుగా ఉంటే, అప్పుడు మా సరఫరాదారులు స్థానిక లేదా ప్రాంతీయ చట్టాలను అనుసరించాలని మేము ఆశిస్తున్నాము.

## పని ప్రదేశము, శ్రామికులు మరియు మానవ హక్కులు

**మర్యాద మరియు గౌరవము.** సరఫరాదారులు తమ పని ప్రదేశములను వేధింపులకు, కఠినమైన ప్రవర్తన, హింస, బెదిరింపులు, శారీరకదండన, మానసిక లేదా భౌతిక బలాత్కారము, మౌఖిక దూషణ మరియు పక్షపాతము మొదలైన వాటికి దూరంగా ఉంచాలి.

**వేతనములు మరియు ప్రయోజనములు.** సరఫరాదారులు పరిహారము, ప్రయోజనములు మరియు ఓవర్ టైం మొదలైన వాటితో సహా వేతనములు మరియు పని వేళలకు సంబంధించిన అన్ని చట్టములను అనుసరించాలి.

**సంఘ స్వేఛ్ఛ.** సరఫరాదారులు తమ ఉద్యోగులు ఎటువంటి ప్రతీకార భయము లేకుండా ఏదైనా చట్టబద్ధమైన సంఘములో చేరుటకు లేదా చేరకుండుటకు ఉన్న హక్కును గౌరవించాలి.

**ఉద్యోగ అర్హత మరియు స్వఛ్ఛంద ఉద్యోగము.** చట్టపరంగా పని చేయుటకు హక్కు కలిగి ఉన్న కార్మికులను మాత్రమే సరఫరాదారులు ఉద్యోగములో నియమించాలి. ఏ పరిస్థితిలోనైనా బాలకార్మికులు లేదా బలవంతంగా పని చేయించడము నిషిద్ధమైనది.

సరఫరాదారులు, తాము కాని తమ గుత్తేదారులు కాని దోపిడీ, నిర్బంధ ఉద్యోగము లేదా వ్యక్తి బానిసత్వము మొదలైన వాటి కొరకు బెదిరింపులు, నిర్బంధము లేదా బలవంతము, అపహరణం, భయము, ప్రతీకారము లేదా అధికార దుర్వినియోగము చేసే పద్ధతిని అవలంబించ కుండా చూడాలి. మానవ వనరుల వాణిజ్యము మరియు బానిసత్వములను ప్రభావితం చేయు చట్టముల పట్ల సరఫరాదారులు నిబద్ధత కలిగి ఉండాలి.

## వ్యాపార నియమావళి మరియు నైతిక విలువలు

**చట్ట విరుద్ధమైన చెల్లింపులు, అవినీతి మరియు లంచాలు.** సరఫరాదారులు చట్ట విరుద్ధమైన చెల్లింపులు లేదా అవినీతికి పాల్పడకూడదు లేదా గ్రహీతను లోబరుచుకోవాలనే ఉద్దేశించబడిన – లేదా ఉద్దేశించబడినట్టు కనిపించేవి అయిన బహుమతులు, సహాయములు లేదా వినోదములను సహించకూడదు. సరఫరాదారులు దోపిడీ, మోసము, స్వామిద్రోహము, లంచగొడితనము లేదా కిక్ బ్యాక్స్‌లో అసలు పాల్గొనకూడదు. ఒక ప్రభుత్వ అధికారితో వ్యవహారము మరియు చెల్లింపు లంచము కాకుండా న్యాయమైన చెల్లింపే అని అర్థం చేసుకొనుటకు మరియు నిర్ణయించుటకు సరఫరాదారుడు అన్ని ప్రయత్నములను తప్పక ఉపయోగించాలి.

**సాధారణ ఒప్పందముల సమయములో నైతిక విలువులు మరియు ఆర్థిక సమగ్రత.** వస్తువులు మరియు సేవలను అందించే సమయములో, సరఫరాదారులు తమ ఒప్పంద బాధ్యతలకు తగిన విధంగా ఉండాలి మరియు చట్టమును అనుసరించాలి. IP APPM కొరకు చేసే ఏదైనా ప్రాతినిధ్యము ఖచ్చితముగా మరియు యదార్థముగా ఉండాలి. అంతే కాకుండా, సరఫరాదారులు చట్టానికి కట్టుబడి ఉండుటకు ఖచ్చితమైన రికార్డులను నిర్వహించాలి.

**అభిప్రాయ బేధాలు.** ఏవైనా అభిప్రాయ బేధాలు ఉన్నప్పుడు సరఫరాదారులు IP APPMకి వెల్లడి చేయాలి. ఉదాహరణకు, తమ ఉద్యోగులలో ఎవరైనా (లేదా ఉద్యోగికి దగ్గరివారు) సరఫరాదారుడి వ్యాపారమును ప్రభావితం చేయగల నిర్ణయాలు తీసుకోగలిగే IP APPM ఉద్యోగితో బంధుత్వము కలిగి ఉంటే – లేదా ఎవరైనా IP APPM ఉద్యోగికి సరఫరాదారుడి వ్యాపారములో ఆసక్తి ఉంటే.

**సెక్యూరిటీలు మరియు అంతర వాణిజ్యము.** ఒకవేళ ఒక సరఫరాదారుడు IP APPM కొరకు పని చేసే సమయములో ఏదైనా సార్వజనీకం కాని సమాచారము గురించి తెలుసుకుంటే, వారు ఆ సమాచారము గురించి ఇతరులతో పంచుకోకూడదు లేదా దానిని మార్కెట్ వాణిజ్యము కొరకు ఉపయోగించకూడదు.

**అవిశ్వాసము మరియు పోటీ చట్టములు.** సరఫరాదారులు చట్ట వ్యతిరేకముగా వాణిజ్యమును లేదా పోటీని పరిమితము చేసే ఒప్పందములు లేదా చర్యలకు పూనుకోకూడదు. ఒక IP APPM పోటీ దారుని గురించి మా ఉద్యోగులకు గోప్యనీయమైన సమాచారం వారు అందజేయకూడదు.

**బహుమతి-ఇవ్వడం మరియు రాజకీయ మద్దతులు.** స్థానిక సంప్రదాయముతో సంబంధము లేకుండా IP APPM ఉద్యోగులకు లంచాలు లేదా అనుచిత, దుబారా లేదా మళ్ళీమళ్ళీ బహుమతులు ఇవ్వడము నిషేధించబడింది. అంతే కాకుండా, IP APPM తరఫున సరఫరాదారులు ప్రభుత్వ అధికారులకు వినోదము లేదా బహుమతులు ఇవ్వకూడదు – లేదా ప్రత్యక్ష లేక పరోక్ష రాజకీయ మద్దతు అందించకూడదు.

**మేధో సంపత్తి మరియు డేటా ఆంతరంగికత.** సరఫరాదారులు IP APPM యొక్క మేధో సంపత్తి హక్కులను, వాణిజ్య రహస్యాలను మరియు యాజమాన్య సమాచారమును పరిరక్షించాలి. IP APPM కొరకు వారు ఉంచే వ్యక్తిగతంగా గుర్తించదగిన సమాచారమును అనధికార ప్రాప్యత, నాశనము, మార్పులు, వినియోగము మరియు వెల్లడి నుండి పరిరక్షించాలి.

## ఆరోగ్యం, భద్రత మరియు పరిసరాలు

**పని ప్రదేశం ఆరోగ్యం మరియు భద్రత.** సరఫరాదారులు సురక్షితమైన, భద్రత కలిగిన మరియు ఆరోగ్యకరమైన పని ప్రదేశములను అందించాలని మేము ఆశిస్తున్నాము. దుర్ఘటనలు, గాయాలు మరియు బహిర్గతములను – ముఖ్యంగా హానికరమైన వస్తువులు ఉన్నచోట – తగ్గించుట కొరకు ప్రతి ఒక్కటి సరైన స్థానములో ఉండేలా సరఫరాదారులు చూసుకోవాలి. వారు మంచి సురక్షణ పద్ధతులు, నివారణ నిర్వహణ మరియు పరిరక్షణ పరికరములను చట్టమును అనుసరించి కలిగి ఉండాలి.

**భూమి పట్ల బాధ్యత.** సరఫరాదారులు హానికరమైన వస్తువులు, వ్యర్థ జలాలు, ఘన వ్యర్థాలు మరియు వాయు ప్రసరణలకు సంబంధించిన వాటితో సహా అన్ని పర్యావరణ చట్టములకు కట్టుబడి ఉండాలి. తమ కార్యకలాపముల వలన పర్యావరణముపై ప్రభావము తగ్గించాలని మరియు మనము ఆధారపడే సహజ వనరులను ముఖ్యంగా అన్ని రకాల వ్యర్థాలను తగ్గించుట లేదా తొలగించుట ద్వారా పరిరక్షించాలని, మేము సరఫరాదారులను ప్రోత్సహిస్తాము. ఇటువంటి ప్రయత్నములలో వనరుల తగ్గింపు, పునరుపయోగము, కంపోస్టింగ్, వస్తువులను తిరిగి ఉపయోగించుట మరియు నీరు మరియు ఇంధన పరిరక్షణ మొదలైనవి ఉన్నాయి.

## జవాబుదారీతనం మరియు నిబద్ధత

సరఫరాదారులు ఈ నియమావళి మరియు చట్టముల పట్ల నిబద్ధత తప్పక కలిగి ఉండాలి. సరఫరాదారులు తమ నిబద్ధతను మరియు వారి సరఫరా గొలుసులతో నిబద్ధతను ప్రోత్సహించే తమ ప్రయత్నములను పర్యవేక్షించుట లేదా దస్తావేజు చేయుటకు బాధ్యత వహిస్తారు. సరఫరాదారుడు ఇటువంటి నిబద్ధత కలిగి లేడని తెలిసినప్పుడు ఏ సమయములోనైనా పరిశోధించుటకు IP APPM హక్కు కలిగిఉంది. నిబద్ధత లేకపోవడము సరఫరాదారునితో ఒప్పందములను రద్దు చేయుటకు లేదా తొలగించుటకు IP APPMకి ఆధారములు కాగలవు.

## సంప్రదింపు సమాచారము

ఈ సరఫరాదారుల ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఏవైనా ప్రశ్నలు ఇంటర్నేషనల్ పేపర్ ఏ పీ పీ ఎం లిమిటెడ్ యొక్క నైతిక విలువల కార్యాలయమును ethics@paperipaper.com వద్ద కాని ఇంటర్నేషనల్ పేపర్ హెల్ప్ లైన్ 0008004402101 ద్వారా కానీ సంప్రదించవచ్చు.

©2013 ఇంటర్నేషనల్ పేపర్ కంపెనీ. అన్నిహక్కులు పరిరక్షింపబడినవి.